విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 12, మే- 2024 8 పేజీలు

'ఇండియా' కూటమితోనే సుపరిపాలన

సీపీఐజిల్లా కార్యదర్శి దామా అంకయ్య వక్కాణింపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 'ఇండియా' కూటమితోనే సుపరిపాలన సాధ్యమని భారత కమ్యూనిస్టు పార్టీజిల్లా కార్యదర్శి దామా అంకయ్య వక్కాణించారు. 'ఇండియా' కూటమి తరపున నెల్లూరు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కె రాజును గెలిపించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు నెల్లూరు నగరం నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ ను మిగతా ఏడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.శనివారం నెల్లూరులోని రామకోటయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఈ నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలింగ్‌కు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని మనం వేసే ఓటే మన దేశం భవిష్యత్తు పైన ఆధారపడి ఉంటుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటుని దొంగ ఓట్లు కాకుండా రాజ్యాంగ ప్రకారం మనకు ఇచ్చిన హక్కు మనం ఉపయోగించుకుంటూ ఓటు వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఈ ఎన్ని కల్లో అధికార పార్టీ పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీనేతలను, కార్యకర్తలను ఇబ్బం దులకు గురిచేస్తుందన్నారు.అందుకే ప్రజల్లో తిరుగు బాటు ప్రారంభమైందన్నారు. ఉద్యోగుల పోస్టల్ పోలింగ్ లో వైసీపీ ప్రభుత్వ పరిస్థితి తేటతెల్లమవు తోందన్నారు. వైసీపీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. మరో పక్క బీజేపీకి అండగాఉన్న తెలుగు దేశం పార్టీని ఓడించాలని ప్రజలు భావిస్తున్నారని అంకయ్య తెలిపారు. కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లు నిర్ణయానికి వచ్చారన్నారు. అందుకే ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి సిద్ధమవుతోందన్నారు. ఈ ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి ఓడిపోవడం తథ్య మని ఆయన పేర్కొన్నారు. వైసీపీ కూడా ఓడిపోవడం తథ్యమన్నారు. ప్రజలు ఇండియా కూటమికి అండగా నిలవాలని సీపీఐ తరపున అభ్యర్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానువాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద ఇతర రాష్ట్రాల, జిల్లాల ఓటర్లను అనుమతించండి

– జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్ సూచన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా మే 13న ఓటు హక్కు విని యోగించుకునేందుకు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే ఓటర్లను చెక్‌పోస్టుల వద్ద ఇబ్బందులు లేకుండా అనుమతించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లు వారి వారి నియోజకవర్గాలకు వెళ్లి ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకరించాలని అధికారులకు సూచించారు. ఓటర్లు కూడా వారి వద్ద వున్న గుర్తింపు కార్డులను చెక్‌పోస్టుల వద్ద అధికారులు చూపించి సహకరించాలన్నారు.

మే 13న స్థానిక సెలవుదినం

భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకుమే 13నస్థానిక సెలవుదినంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు, సిబ్బందికి, కార్మికులకు సెలవు ప్రకటించారు.

రేపు జరిగే పోలింగ్‌కు సర్వం సిద్ధం

జిల్లాలో మొత్తం 20,61,822 ఓటర్లు

20వేల మంది సిబ్బందితో పోలింగ్ ప్రక్రియ

2470 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌కు ఏర్పాట్లు

కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: 2024 సాధారణ ఎన్నికల ప్రక్రియలోప్రధానఘట్టమైన మే13న నిర్వహించే పోలింగ్‌కు జిల్లాలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లుజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ఎం.హరినారాయణన్‌స్పష్టంచేశారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్‌తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో మే13వ తేదీ ఉదయం7 గంటల నుంచి 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఇందుకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలు, వెంకటగిరి నియోజక వర్గంలోని మూడు మండలాలు కలిపి మొత్తం 20,61,822 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 10,08,792, మహిళలు 10,52,819 మంది, థర్డ్ జండర్ 211 మందిగా నమోదై ఉన్నారన్నారు.పోలింగ్ విధులకు 2327 మంది పివోలు, 2327 మంది ఎపివోలు, ఇతర పోలింగ్ అధికారులు 9308, సెక్టారు అధికారులు 301, మైక్రో అబ్జర్వర్లు 424 మంది మొత్తం 14687 మంది, రిజర్వులో 2823మంది కేటాయించినట్లు చెప్పారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎన్నికల విధుల్లో సుమారు 20 వేల మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు చెప్పారు. పోలింగ్ విధులకు సిబ్బందిని తీసుకెళ్లేందుకు 638 వాహనాలను వినియోగిస్తున్నామని, సెక్టోరల్ అధికారుల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన రూట్‌మ్యాప్ మేరకే ఈ వాహనాలు రాకపోకలు సాగిస్తాయని కలెక్టరు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి జిల్లావ్యాప్తంగా1624 మంది85 సంవత్సరాలుపై బడిన, వికలాంగులు ఇంటివద్దఓటు వినియోగించుకున్నారని,ఎన్నికల విధుల్లో వున్న 24047 మంది పోస్టల్ బ్యాలెటు ఓటు వినియోగించుకోగా,255మంది ఎసెన్షియల్ సర్వీసు ఉద్యోగులు ఓటు వినియోగించుకున్నట్లు కలెక్టర్ చెప్పారు.జిల్లావ్యాప్తంగా 98.1శాతం ఓటరుస్లిప్పులుపంపిణీచేశామన్నారు. 75శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేశామని, 450 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత ఓటింగ్‌కు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్‌వివరించారు.48 గంటల సైలెంట్ పిరియడ్‌ప్రజాప్రాతినిథ్య చట్టం 126 సెక్షన్ ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు అంటే మే11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు సైలెంట్ పిరియడ్ అని, ఈ సమయంలో ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటించాలని కలెక్టరు చెప్పారు. లౌడుస్పీకర్లు, వాహనాలతో ప్రచారాలు చేయకూడదన్నారు. జిల్లాలోని అన్ని హోటళ్లు, కల్యాణ మండపాలనుతనిఖీలు చేపడ్తామని జిల్లాలోఓటరుకానిబయటప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రతిఒక్కరూ జిల్లాను విడిచి వెళ్లాలని, ఈ మేరకు రాజకీయ పార్టీల అభ్యర్థులందరూ సహకరించాలని కోరారు. మద్యం విక్రయించరాదని, బార్లు, రిటైల్ దుకాణాలు మూసినట్లు చెప్పారు. 144 సెక్షన్ అమలులో వుంటుందని, గుంపులుగా జనం ఉండకూడదన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన బల్క్ ఎస్ఎంఎస్‌లు నిషేధమన్నారు. మీడియాలో ఎటువంటి ప్రకటనలకు అనుమతులులేవని, ప్రింట్ మీడియాలో మాత్రం ఎంసిఎంసి అనుమతులు పొందిన ప్రకటనలు ఇవ్వవచ్చన్నారు. సి-విజిల్ యాప్‌తో తక్షణమే ఫిర్యాదులకు పరిష్కారం ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదున్కెనా సి%-%విజిల్ ఆన్‌ల్కెన్ యాప్‌లో నమోదు చేస్తే వెంటనే పరిష్కరించేలా తగిన ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు చెప్పారు. 24 గంటలు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, ఈ యాప్‌లో చేసిన ఫిర్యాదుకు లైవ్ కెమెరాతో బృందాలు సంఘటనాప్రాంతానికిచేరుకుంటాయని,వీడియోరికార్డు అవుతుందని, అన్నిఆధారాలతో పక్కాగాపరిష్కారమార్గంచూపేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ చెప్పారు. 85శాతం ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం2019 ఎన్నికల్లో జిల్లాలో 79శాతం ఓటింగ్ నమోద్కెందని,ఈసారి 85శాతం ఓటింగ్ నమోదయ్యేలా ఓటరు చైతన్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపటామన్నారు.ప్రచార వాహనాల్లోని ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ఓటరు అవగాహన సందేశాలు, మూడుకంటే ఎక్కువ పోలింగ్ బూత్‌లు ఉన్న చోట ఓటరు అసిస్టెంట్ బూత్‌ల ఏర్పాటు, జిల్లాలో మహిళల కోసం ప్రత్యేకంగా 8 పింక్ పోలింగ్ కేంద్రాలు,2 యూత్ మోడల్ కేంద్రాలు,2 దివ్యాంగ ఉద్యోగులతో నడిచే పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి ఓటింగ్ శాతం పెరిగేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కుకు అవకాశం భారత ఎన్నికల సంఘం ఇచ్చిన ఎపిక్ కార్డుతో పాటు ఆధార్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, డ్రైవింగ్ ల్కెసెన్సు, పాన్‌కార్డు, పాస్‌పోర్ట్, పింఛన్ ధ్రువపత్రం, సర్వీసు ఐడెండిటి కార్డు మొదల్కెన 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కును వినియోగించుకునే వెసులుబాటు ఎన్నికల సంఘం కల్పించిందన్నారు.ఈమేరకు ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డు తీసుకొచ్చి ఓటు

2

పోలింగ్ రోజున ఓటు వేసే విధానం ఇదే..!

– జాబితాలో పేరు తప్పనిసరి.. గుర్తింపు కార్డు ఉండాల్సిందే

విశాలాంధ్ర- కొండాపురం : మే13న జరగే ఎన్నికలలో ఓటు ఎలా వేయాలో పరిశీలిద్దాం. మీ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకోవాలి. ఇందుకు సంబంధిత బిఎల్వోలు మీకు ఇప్పటికే పోలింగ్ చీటీని అందజేసి ఉంటారు. అందకపోతే వారిని కలిసి సమాచారం తెలుసుకోవచ్చు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6లోపు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటింగ్ ప్రక్రి యలో పాల్గొనవచ్చు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి, 5గురు ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తుంటారు. పోలింగ్ కేంద్రం లోనికి క్యూలో వెళ్లాలి. పోలింగ్ స్లిప్పును, గుర్తింపు కార్డును 1వ ఎన్నికల అధికారికి చూపించాలి. వారు ఆ స్లిప్పును తీసుకొని మీ పేరు, మీ సీరియల్ నెంబరు గట్టిగా చదువుతారు. పోలింగ్ ఏజెంట్లు ఓట రును గుర్తిస్తే 2వ పోలింగ్ అధికారి వద్దకు పంపిస్తారు. అక్కడ ఎడమ చేతి చూపుడువేలుకు సిరా గుర్తు వేసి ఓటరు సంతకంలేదా వేలిముద్ర తీసుకుంటారు. తర్వాత 3వ పోలింగ్ అధికారి రెండు స్లిప్పులు అందిస్తారు.ఇవి తెలుపు, గులాబీ రంగులో ఉంటాయి. ఓటరు లోక్ సభ ఎన్నికల కోసం తెలుపు చీటీని 4వ పోలింగ్ అధికారికి ఇస్తారు. వారు ఆ చీటీ తీసుకొని బ్యాలెట్ రిలీజ్ చేస్తారు. ఓటరు పోలింగ్ బూత్ లోకి వెళ్లి నచ్చిన అభ్యర్థికి సంబంధించిన పేరు, ఫోటో, గుర్తు ప్రక్కన ఉన్న బ్లూ రంగు బటన్ నొక్కుతారు. వెంటనే వేసిన గుర్తుకు ఓటు పడిందో లేదో వీవీప్యాట్ లో చూడవచ్చు. తర్వాత గులాబీ రంగు చీటీని 5వ పోలింగ్ అధికారికి ఇవ్వాలి. వారు ఆ చీటీని తీసుకొని అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ రిలీజ్ చేస్తారు. ఇంతకుముందు లాగే పోలింగ్ బూత్ లోకి వెళ్లి అసెంబ్లీ ఓటువేసి బయటికి వస్తారు. ఈ ఓటింగ్ ప్రక్రియలో ఏవైనా సందేహం కలిగితే ప్రొసీడింగ్ అధికారికి తెలపవచ్చు. ఓటు బటన్ నొక్కడం మినహా మిగిలిన అన్ని విషయాలలో పోలింగ్ అధికారులు మీకు సహకరిస్తారు. తప్పక ఓటు హక్కును విని యోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.

హక్కు వినియోగించుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలోని ప్రశాంతవాతావరణంలో స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పక్కాగాఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామన్నారు. అభ్యర్థులందరూకూడా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు..

రూ.5.53 కోట్లు విలువైన సీజర్లు

144 సెక్షను అమలు: ఎస్పీ ఆరీఫ్ హఫీజ్

జిల్లాలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టిన పలు తనిఖీల్లో ఇప్పటివరకు రూ.2.57 కోట్లు నగదు సీజ్ చేసినట్లు చెప్పారు. రూ.1.77 కోట్ల మద్యం, 1.77 లక్షల విలువైన ఉచితాలు, రూ.88.62 లక్షల విలువైన బంగారు, ఇతర లోహాలను మొత్తం రూ.5.53 కోట్లు విలువైన సీజర్లు చేసినట్లు ఎస్పీ వివరించారు.జిల్లాలో పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తూ ప్రజలందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునేలాచర్యలుచేపట్టినట్లు చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారికె సదారావు,డిపిఆర్‌వోటిమోహన్‌రాజు, సమాచారశాఖ ఇంజనీర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రాంకూరు గ్రామ నాగా కుటుంబీకులు వైసిపి నుండి చెన్నైకు సమక్షంలో టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని రాంకూరు గ్రామానికి చెందిన నాగా కుటుంబానికి చెందిన 20 కుటుంబీకులునాగా.శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల తెలుగు దేశం పార్టీ చెన్ను.తిరుపాల్ రెడ్డి, సమక్షంలో వైఎస్సార్ సిపి పార్టీ నుండి తెలుగు దేశం తీర్ధం పుచ్చుకున్నారు. వారిని చెన్ను తిరుపాల్ రెడ్డి,తిరుపతి పార్ల మెంట్ టిడిపి ఉపాధ్యాక్షులు కొండ్ల పొడి రాఘవ రెడ్డి,కొండపోడి రవీం ద్రారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

భూమిపై హక్కు కోల్పోయే ల్యాండ్ టైటిలింగ్ చట్టం ప్రతులు చించివేత

టీడీపీ అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తాం...సోమిరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై రెండో సంతకం చేసి రద్దు చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన మను బోలులో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించి మనుబోలు వీరభద్ర దేవాలయం వద్ద మాట్లాడారు. తమ తాత ముత్తాతలు సంపాదిం చిన స్థిరాస్తులు. భూమి హక్కును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ టైటిల్ చట్టంతో మన హక్కులు లేకుండా చేసే జీవోను రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పార్టీ నాయకులు తో కలిసి ల్యాండ్ టైటిలింగ్ చట్టం జీ. వో.కాపీ లను చించే శారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పొదలకూరు మండలం తోడేరు నుండి నేరుగా మనుబోలు కోదండరాంపురం వైఎస్ఆర్ బొమ్మద్దకు చేరుకున్నారు. అక్కడ భారీ గజమాలతో సోమిరెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్ షోలో ప్రదర్శనగా మనుబోలు వీరభద్ర దేవాలయం చేరుకున్నారు. తెలుగుదేశం పార్టీ జెండాలు. బిజెపి జనసేన జండాలతో. డీజే తప్పెట్లు భారి ప్రదర్శన నిర్వహించారు. రెండు రోజుల క్రితం రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మనుబోలులో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించిన సంగతి తెలిసిందే.శనివారం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మొన్న కాకానికవర్ధన్ రెడ్డి రోడ్ షోకు జనాలు ఎంతమంది వచ్చారనే చర్చ మొదలైంది.ఈ రోడ్ షోలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి. జనసేన సర్వేపల్లి ఇంచార్జ్ బొల్లేపల్లి సురేష్ నాయుడు పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, టీడీపీ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి,రోడ్ షో కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో కీలకపాత్ర వహించారు.ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పెనమల్లీ వెంకటకృష్ణారెడ్డి.జనసేనసర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లేపల్లి సురేష్ నాయుడు. తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నెమాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కొమ్మలపూడి నుండి భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేశారు. గాలి రామకృష్ణారెడ్డి, రామకృష్ణయ్య ,చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి వద్దినేని మస్తాన్ నాయుడు. కలికి వేణు రెడ్డి. అడపాల శివకుమార్ రెడ్డి. చేరెడ్డి పద్మనాభ రెడ్డి. తిక్కవరపు శ్రీధర్ రెడ్డి. తిక్కవరపు వెంకటేశ్వర రెడ్డి. మానుగుంట సుధాకర్ రెడ్డి..కలికి రమేష్ రెడ్డి.కలికి సుధీర్ రెడ్డి.రాయపాటి కిరన్. శానంపూడి వెంకటకృష్ణారెడ్డి శానంపూడి సురేందర్ రెడ్డిశివుడు రాజా గౌడ్. సాని వెంకట రమణయ్య. %ూ%. దామోదర్ రెడ్డి.వేడిచర్ల వెంకటరమణారెడ్డి. లక్ష్మీ నరసింహ పురం సర్పంచ్. సునీల్. కరియావల మధునాయుడు.చదలవాడ మురళి నాయుడు. %ాఅఎ% మురళి నాయుడు.పూండ్ల రామ్మోహన్ రెడ్డి.సునీల్ రెడ్డి.మహేంద్రటచిన్నఉ. తిన్నెలపూడి మధు. దారా పోలయ్య.కసిరెడ్డి సునీల్ రెడ్డి.పలగాని బాబు రెడ్డి.కాకాని సురేంద్ర. వెందోటి భాస్కర్ రెడ్డి. ఏళ్ల యానాది నాయుడు. చెన్నూరు సుధీర్ రెడ్డి. సర్వేపల్లి శివకుమార్. మోమిడి ప్రసాద్, పొట్టేళ్ల ప్రసాద్. ఉడతా మస్తానయ్య యాదవ్.ఉడతా రవి ఉడతా మురళి. ఎరగల సుధాకర్ ,ఎరగల రమేష్, మస్తాన్.చీకటి సుధాకర్.దొడ్డపనేని రామా నాయుడు. విందోటి భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు వాసిరెడ్డి రామిరెడ్డి. జనసేన నాయకులు ఎస్ కె కరిముల్లా ఎస్కే జకీర్. పవన్.చల్లగిరి ప్రసాదు చల్లగిరి చిట్టిబాబు. తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కుట్రలు చేసేందుకు టీడీపీ అభ్యర్థుల యత్నం

వైసీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి తీవ్ర ఆరోపణలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజకీయంగా చైతన్యవంతమైన నెల్లూరు జిల్లాను, రాజకీయాల్ని నీచమైన స్థాయికి దిగజార్చిన ఘనత టీడీపీ అభ్య ర్థులదేనని నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి విమర్శించారు. టీడీపీ అభ్యర్థులైన నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, రూప్ కుమార్‌లు జిల్లా రాజకీయ చరిత్రలో దృష్ట శక్తులుగా మిగిలిపోతారని తెలిపారు. ఈ మేరకు నగరంలో రామ్మూర్తి నగర్ క్యాంపు కార్యాల యంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ వెన్ను పోటు దారుడు, వీరికి నేతృత్వం వహిస్తున్న ప్రత్యర్థి కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రదర్శిస్తున్న కుటిల రాజకీయాలు ప్రజ లు తిప్పి కొడతారన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైసీపీకే సహకరిస్తున్నారని అన్నారు. కుట్ర రాజ కీయాల్లో భాగంగా హైదరాబాద్, విజయవాడ, కడప నుంచి సుమారు 1400 మంది సంఘ విద్రోహ శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని నారాయణ తన మెడికల్ కాలేజీ హాస్టల్‌లో ఉంచారని ఆరోపించారు. 13న జరగబోయే ఎన్నికల్లో గందరగోళం సృష్టించి శాంతిభద్రతల సమస్యలు సృష్టించి లాభపడాలని నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చూస్తున్నారని తెలిపారు. సహజంగానే రౌడీ లక్షణాలు కల్గిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డికి రూప్ కుమార్ తోడై ధనవంతులైన నారాయణ, వేమిరెడ్డి సహకారంతో నెల్లూరును నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం బయట వ్యక్తులు ఎన్నికల జరిగే సమయంలో ఆప్రాంతాల్లో ఉండకూడదు.ఈ విషయంఉన్నతాధికారులందరికీ తెలుసని, ఎందుకు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని ప్రశ్నించారు.నెల్లూరు ప్రజల ప్రాణాలకు ముప్పు తేబోతున్నారన్నారు. దీనికి పూర్తి బాధ్యత జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమిషనర్ వహించాలని అన్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారం సమయం ముగిసిన వెంటనే ఆధారాలతో పిర్యాదు చేయనున్నామని అన్నారు. పోలీస్ అధికారులు అప్రమ త్తం కావాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి పనిచేసిన వర్మ సహకారంతో ఇవన్నీ చేస్తున్నప్పటికీ కేవలం కంటితుడుపు చర్యగా సేనకు చెందిన అతన్ని సస్పెండ్ చేశారని అన్నారు. ఒకరిపై ఒకరు చేస్తున్న కుట్రలు తెలిపేందుకు ఈ విషయం చెబుతున్నానన్నారు. జనసేన కార్యకర్తలు అందరూ చంద్రబాబు, టీడీపీకి వ్యతిరేకంగా పనిచేయాలని అన్నారు.కూటమి భాగస్వామికి గెలవలేనటు వంటి సీట్లు పురందేశ్వరి ద్వారా అంటగట్టారన్నారు. చంద్రబాబు నీ కూటమి భాగస్వాములకు వెన్నుపోటు పొడవాలనుకుంటే పొడుచుకో. కానీ నెల్లూరులో కుట్ర, కుటిల రాజకీయాలు చేస్తే, ప్రశాంతతకు దెబ్బతీస్తే ఊరుకోమని విజయసాయి రెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ అన్ని వర్గాల నుండి వైఎస్ఆర్ సిపి మద్దతు లభిస్తుందని, తప్పకుండా ఈ ఎన్నికల్లో గెలుస్తూన్నామని చెప్పారు..టిడిపి కుట్రాలను నుండి నెల్లూరప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల నుంచి 1400 మందిని దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో ఒక ఉత్సాహం వచ్చిందని, వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్యకర్తకు, జగనన్న అభిమానికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు.

మదననల్లి బైక్ ర్యాలీకి తరలిన తెదేపా

విశాలాంధ్ర–రామసముద్రం: మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి శాసన సభ అభ్యర్థి షాజహాన్ భాష మదనపల్లిలో నిర్వహించిన బైక్ ర్యాలీకి రామసముద్రం మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మండలం నుండి యువత నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 13 సోమవారం మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ భాషకు రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందరికీ అందిస్తామని చెప్పారు. ఈ ర్యాలీలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీజడ్పిటిసిలు, ప్రస్తుత సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, క్లస్టర్ ఇన్చార్జలు, బూత్ ఇన్చార్జ్లు, కార్యక్రమంలో కృష్ణంరాజు యాదవ్ మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి రూపేష్ రెడ్డి శివశంకర్ చిన్ను స్వామి రాజేష్ శ్రీనివాస నాయుడు మట్లవారిపల్లి కిట్ట రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్దే నా లక్ష్యం

స్వతంత్ర అభ్యర్థి అల్లే

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు నియోజకవర్గం లో అభివృద్ధి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి అల్లే ప్రభావతి అన్నారు. శనివారం మండలంలోని దోడియం, రామచంద్ర యపల్లె, పొన్నం పల్లె, తొర్రివేముల మొదలైన గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లే మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యే గా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని ఆరోపించారు. ఉక్కు పరిశ్రమ, మండల కేంద్రములో టెక్స్ టైల్ పార్క్, అర్హులైన పేదలకు ఇళ్ళు వంటి కార్యక్రమం చేపట్టడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వద్దిరాల పరిసరాల గ్రామాలలో ఎసిసి పరిశ్రమ నిర్మాణం విషయం లో ఎమ్మెల్యే పట్టించుకోలేదని విమర్శలు చేశారు. కాబట్టి ప్రజాసమస్యల పరిస్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఒక్కసారి గాజు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో అల్లే అనుచరులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన 30 కుటుంబాలు

పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన పుత్తా

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండల పరిధిలోని అంబవరం గ్రామంలో టిడిపి నాయకులు ఫైర్ శివారెడ్డి, తిమ్మారెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైసిపి నాయకులు నల్లమాచూ కృష్ణారెడ్డి, నల్లమాచూ శివారెడ్డి, నల్లమాచూ సతీష్ రెడ్డిలు వారితోపాటు ముగ్గురు వాలంటరీలు నవనిశ్వర్ రెడ్డి, పులి శివశంకర్, నల్లా మునిష్ లు, గ్రామంలోని 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు, వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ టిడిపి గెలుపు తథ్యం, మన రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం, వైసీపీ లో జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా న్యాయం జరిగిందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు.

అనాధ వృద్ధుడు మృతి అంత్యక్రియలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప నగరం శంకరాపురం కు చెందిన శ్రీ నారాయణాద్రి సేవా ట్రస్ట్ నిర్వాహకులు సామాజిక సేవకులు "సాయి "విజ్ఞప్తి మేరకు, రిమ్స్ అవుట్ పోస్ట్ పోలీస్ల విన్నపం మేరకు అనారోగ్యంతో మరణించిన సుబ్రహ్మణ్యం రావు అనే 70సంవత్సరాల అనాధ వృద్ధునికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందనీ. మేము సైతం సభ్యులు అయ్యావారయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో, రాము, అయ్యావారయ్య, రామరాజు, భాను, సురేష్,

పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పనులు వేగవంతం చేయండి - పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడింగ్ పటిష్టంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రాయచోటి పట్టణంలోని నురాని మసీదువీధి, గుర్రంకొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలు, మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ఈశ్వరమ్మ కాలనీలోని పోలింగ్ కేంద్రాలను కురబలకోట మండలం, మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ర్యాంపు, తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, లైటింగ్ తదితర వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా బార్ కేడిగ్ పటిష్టంగా ఉండాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొనెల పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు,వీల్ చైర్స్ తో పాటుగా బియల్ఓ, విఆర్ఏను వారికి సహాయకులుగా అందుబాటులో ఉంచాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వారి సమీపాన ఉన్న పోలింగ్ కేంద్రం లొకేషన్,మరియు బి యల్ ఓ,లేదా వి ఆర్ ఏ ఫోన్ నెంబర్ వారికి తెలియజేయాలని,ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐ పాడ్, టాబ్స్ మరియు ఇతర ఎలెక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకువెళ్ళడానికి అనుమతిలేదని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వీడియో కవరేజ్,మరియు వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీడియో కవరేజ్ కు సంబంధించి ఏయే పోలింగ్ కేంద్రంలో వీడియో కవరేజ్, వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేసేది వంటి పూర్తి వివరాలను మరియు వీడియో కవరేజ్ చేసే వ్యక్తి పేరు ఫోన్ నెంబర్ల వివరాలను నియోజకవర్గాల రిటన్నింగ్ అధికారులకు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మదనపల్లె జడ్పీ హైస్కూల్ కురబలకోటలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించి ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో రంగ స్వామి, మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఫ్యాన్ గిరా గిరా తిరగాలి

గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: గల్ఫ్‌లో ఉన్న ప్రవాసాంధ్రు లకు టెలిఫోన్ చేసి మీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు, బంధువులకు టెలిఫోన్ చేసి మీ మీ నియోజకవర్గంలో ఉన్న పార్లమెంట్, శాసనసభ అభ్యర్థుల గుర్తు ఫ్యాన్ కు ఓటు వేయమని చెప్పాలని గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ గల్ఫ్ టీం గల్ఫ్ ప్రవాసాంధ్రులకు విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సమస్యలపై ఎటువంటి హామీ ఇవ్వక పోయినా మంచి మనసున్న ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారు. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే 5 సం: లలో గల్ఫ్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని ఇలియాస్ తెలిపారు. మా పార్టీ 2014 నుంచి 2019 వరకు అధికారంలో లేకపోయినా కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పి. మిథున్ రెడ్డి మా సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. జగనన్న అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలతో పాటు గల్ఫ్ సమస్యలు పరిష్కారం అవుతాయి అని తప్పకుండా గల్ఫ్‌లో ఉన్న ప్రవాస భారతీయులు టెలిఫోన్ చేసి 13-05-2024 న జరిగే ఎన్నికల్లో పార్లమెంట్, శాసనసభ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తు కు తప్పకుండా ఓటు వేయమని మీ కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు విజ్ఞప్తి చేయాలని ఇలియాస్ ఫోన్ లో మనవి చేశారు. ఈ కార్యక్రమంలో కువైట్ కో కన్వీనర్ షా హుస్సేన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు గజ్జల నరసారెడ్డి, కడప ఎన్ఆర్ఐ సభ్యులు షేక్ ఆన్సర్ బాషా, బాబు భాయ్, షేక్ గయాజ్, షరీఫ్, ఫారూఖ్ పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో ఎల్లుండి పోలింగ్ దృష్ట్యా ఎలక్షన్ కమీషన్ ఎంసీసీ జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాలతో రాయచోటి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని లాడ్జిలు , కళ్యాణ మండపాలు,వసతి గృహాలలో విస్తృత తనిఖీలు చేశారు. తనిఖీలలో ఎంసీసీ నోడల్ అధికారి కమీషనర్ వాసుబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఏఎస్ఐ జోషఫ్ పాల్గొన్నారు. బయట వ్యక్తులకు గదులు కేటాయించరాదని,అలాంటి వ్యక్తులు ఎవరైనా ఉంటే వెంటనే అధికారులు,పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేశారు. ఎన్నికల నేపథ్యంలో కోడస అమలులో ఉన్నందున ఎన్నికల నియామవళి ఉల్లంగిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

భారీ ర్యాలీ నిర్వహించిన అభ్యర్థి షాజహాన్ భాష

విశాలాంధ్ర–మదనపల్లి: మదనపల్లి నందు శనివారం ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎం. షాజహాన్ భాష ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా గృహం వద్ద నుండి కార్యకర్తలు నడుమ చిత్తూరు బస్టాండ్ వరకు ర్యాలీగా చేరుకొని అక్కడి నుండి నెహ్రూ బజార్ మీదుగా అప్పారావు వీధి నుండి బెంగళూరు బస్టాండుకు చేరుకోగా అక్కడ రెండు జెసిబి లతో ఆయనపై కార్యకర్తలు అభిమానులు పూల వర్షం కురిపించారు అనంతరం అక్కడినుండి మల్లికార్జున సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా నీరు గట్టు వారి పల్లి వర్దకు చేరుకొని అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సోమవారం జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, అదేవిధంగా ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాక్షస పాలనను తరిమికొట్టండి

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని మాజీ జెడ్పీ చైర్మన్ తెదేపా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి చంచల బాబు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జరిగే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాలలో పూర్తిగా వైఫల్యం చెందిందని ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ప్రవేశపెట్టి ప్రజల భూములను అక్రమంగా తీసుకోవాలని చూస్తున్నారని చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తానన్నారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నాలుగు వేల రూపాయల పెన్షన్ మంజూరు చేస్తానని తెలియజేశారు. ఉదయగిరి టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవలు అందించారన్నారు. అలాగే పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మన ప్రాంతానికి 130 మినరల్ వాటర్ ప్లాంట్లను మంజూరు చేశారని తెలిపారు. కావున పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అసెంబ్లీ అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న యాదవ్ తెదేపా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోనుపల్లిలో వైసీపి ఎన్నికలప్రచారం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని గోనుపల్లి మేజర్ పంచాయతీలో వైసిపి నేతలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాపూరు మండల వ్యవ సాయ సలహ మండలి చెర్మన్, నెల్లూరు రవీంద్రారెడ్డి, గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి, గోను పల్లి సర్పంచ్ నారాయణమ్మ, చివరి రోజు ఎన్నికల ప్రచారం వైసిపి గెలుపు కోసం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిం చారు. వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్య ర్థి నేదురుమల్లి రాం కుమార్ రెడ్డిని, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని గెలిపించాలని కోరారు.

ఓటరు అసిస్టెంట్ బూత్‌ల ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న జిల్లావ్యాప్తంగా జరగనున్న పోలింగ్ జరుగుతున్న సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటరు అసిస్టెంట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం నెల్లూరు సిటీ, రూరల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, కనుపర్తి పాడులోని ప్రియదర్శిని కళాశాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రి బ్యూషన్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. తొలుత నెల్లూరు నగరంలోని డికెడబ్ల్యూ కళాశాలలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహి స్తున్న శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించి, పోలింగ్ విధు లకు హాజరయ్యే పోలింగ్ అధికారులు, సిబ్బందికి అందజేయ నున్న ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్ మొదల్కైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌ను అందించాలని సూచించారు. అనంతరం మాగుంట లేఅవుట్‌లోని ఎస్ఆర్‌కె హైస్కూల్, మూలాపేటలోని వేద సంస్కృత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేం ద్రాల్లో మౌలికవసతులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటర్లకు సహాయం చేసేందుకు ఓటరు అసిస్టెంట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామ మే 13న ప్రజలందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగిం చుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు.

బీసీల ద్రోహి జగన్ రెడ్డిని ఓడించండి

బీసీ సంఘం రాష్ట్ర నేత ఒట్టూరు సంపత్ యాదవ్ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎట్టి పరిస్థితుల్లో వైసీపీకిబీసీ లెవ్వరు ఎవరూ మద్దతు ఇవ్వొద్దు అని బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు ఒట్టూరు సంపత్ యాదవ్ అన్నారు శనివారం నెల్లూరులోని ఓ కళ్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ టీడీపీకూటమికి ఓట్లు వేయండి.టీడీపీ మిత్రపక్షాలకు అండగా నిలవండి జిల్లాలోని బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు కూడా టీడీపీతో పాటు మిత్రపక్షాలకు అండగా నిలవండి. బీసీల పాలిట శాపంగా మారిన జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని కోరారు.కులాలపేరుతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సఖ్యతగా ఉన్నవారి మధ్యబేధాలు సృష్టించారు. రాజకీయ నిరుద్యోగం లేకుండా చేసుకునేందుకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా అలంకార ప్రాయమైన కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీలు, మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీల కోసం అమలులో ఉన్న పథకాలను మొత్తం ఎత్తేసి తీరని ద్రోహం చేసిన చరిత్ర జగన్ రెడ్డిదేనన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 1200మంది బీసీల ఎహత్యకు గురయ్యారు.బీసీల పాలిట శాపంగా మారిన జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. కూలి చేసుకుని బతికే పేద ప్రజల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను కూడా దుర్మార్గంగా మూసేశాడన్నారు. తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు, నాలుగు సార్లు ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి పేదలపై మోయలేని భారం మోపాడు బటన్నొక్కి ప్రతికుటుంబాన్ని కోటీశ్వరులుగా మార్చానని జగన్మోహన్ రెడ్డి గొప్పలు చెప్పడం ఘోరమన్నారు. కానీ ఈ చేత్తో రూ.10 చేతి మరో చేతితో రూ.100 లాగేసుకున్నాడన్నారు.సోషల్ మీడియాలో అభిప్రాయాన్ని తెలిపితే కేసులు, వాస్తవాలను రాసే జర్నలిస్టులకు జైలు కక్షసాధింపులకు రాష్ట్రంలో ఎవరికీ మినహాయింపు లేకుండాపోయిందన్నారు. ఆస్పత్రిలో చూసినా ఆరోగ్యశ్రీ వర్తించదని బోర్డులు పెట్టే పరిస్థితి తెచ్చాడు. అలాగేజిల్లాకు చెందిన మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డికి బీసీలంటేపగ ఆయుర్వేదం మందు ఆనందయ్య, చెముడుగుంట నాగేంద్ర, నిడిగుంటపాళెం శీనయ్య తదితర ఎందరో బీసీ నాయకులు కాకాణి బాధితులేనన్నారు. సోమిరెడ్డికి అండగా నిలిచిన తోడేరుకు చెందిన బీసీలపై అక్రమ కేసులు బనాయించి వెంటపడి వేధించాడన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.

భయపడి వైసీపీకి ఓటేస్తే మరో ఐదేళ్లు భయపడుతూనే ఉండాలి

ఎన్డిఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : వైసీపీ నాయకులు, కార్యకర్తలు బెదిరించారని భయపడి వైసీపీకి ఓటేస్తే మరో ఐదేళ్లు భయపడుతూనే ఉండాలని, అదే ధైర్యం చేసి మనసాక్షి ప్రకారం టీడీపీకి ఓటేస్తే ధైర్యంగా, ప్రశాంతంగా ఐదేళ్లు ఉండవచ్చుని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి పట్టణంలోని 4, 5, 6, 17 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పసుపు దండుతో కావలి పాతూరు దద్దరిల్లింది. ఉప్పొంగిన జనసంద్రంతో పాతూరు దద్దరిల్లింది. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పూల వర్షంతో అభిమానులు ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వార్డులోని అన్నీ సమస్యలు తెలుసునని, ప్రత్యేకంగా మ్యానిఫెస్టో అందుకోసమే విడుదల చేసానని, ప్రతి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మన ఆస్తులను దోచుకోవడానికే అని తెలిపారు. మన ఆస్తులకు భద్రత ఉండదని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట సంతోషాలు వెల్లి విరుస్తాయని అన్నారు. కావలి ఎమ్మెల్యే అరాచకాలు, దోపిడీలకు అడ్డు అదుపు లేదని, ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పిస్తే కావలి లో ఎవరూ ప్రశాంతంగా బ్రతికే అవకాశం ఉండదన్నారు. ఎమ్మెల్యేగా నాకు ఒక్క అవకాశం కల్పిస్తే కావలి ని అభివృద్ధి చేసి చూపెడతానని, పరిశ్రమలు తీసుకొని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని, సాగునీరు, త్రాగు నీరు అందజేస్తానని తెలిపారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ అలహరి సుధాకర్, బిజెపి కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, కందుకూరి సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, కుట్టుబోయిన బ్రహ్మానందం, మంద కిరణ్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి దేవస్థానంలో వైభవంగా పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-ఉలవపాడు :మండల కేంద్ర మైన ఉలవపాడులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో స్వామికి పవిత్రోత్సవాలు ఎంతో వైభంగా అర్చకులు నిర్వాహించారు వ్యవస్థాపక ధర్మకర్త కోటిరెడ్డి సుధీష్ చంద్ర రెడ్డి, కార్యనిర్వహణ అధికారి కుడారి పెంచల వరప్రసాద్ ఆద్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించారు. శని వారం చివరి రోజును పురస్కరించుకొని విశిష్ట పూజలు, మహా పూర్ణాహుతి,పవిత్ర విసర్జన తో కార్యక్రమం పూర్తి అయిన అనంతరము స్వామి వారి పవిత్రాలు, తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ వైభోగం

విశాలాంధ్ర-రాపూరు : మండ లంలోని పెంచ లకోన క్షేత్రంలో శనివారం సంద ర్భంగా ఉదయం గం.4. అభిషేకం, గం. 10.30.కి కళ్యాణోత్సవం, సాయంత్రం గం.5.30. లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నర సింహ స్వామికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయి ద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమి షనర్, కార్యనిర్వ హణాధికారి కె వి సాగర్ బాబు ప్రత్యక్ష పర్య వేక్షణలో నిర్వహించారు.

ప్రకాశంలో నీటి శుద్ధి యంత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో 50 లక్షల విలువ గా వేస్ట్ వాటర్ మేనేజ్మెంట్ సిస్టమ్ పరికరాన్ని నూతనంగా ఈ శనివారం ఆవిష్కరించినట్టు యాజమాన్యం ఒక ప్రకటనలో చెప్పింది. గ్రీన్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్, బెంగళూర్ సంస్థ ఇన్స్టలేషన్ చేసిందన్నారు.ప్రకృతి పరిరక్షణ కార్యక్రమంలో ప్రకాశం యాజమాన్యం కృషి బేస్ గా ఉందని ప్రారంభోత్సవ కార్యక్రమానికి చేసిన ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ ప్రకాష్ ప్రశంసించారు. క్యాంపస్‌లో ఎటు చూసినా సోలార్, విండ్ పవర్, హాస్టల్లో వినియోగించిన నీటిని పరిశుద్ధం చేసే ప్లాంట్ ఇలా పరిరక్షణకు యాజమాన్యం పెట్టుబడులు వారి కృషికి తార్కాణమన్నారు. నీరు లేనిదే జీవితం ఆసాధ్యం, అలాంటి నీరును వృధా కాకుండ, శుద్ధి చేసే పరికరాన్ని కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించడం హర్షనీయమన్నారు. కార్యక్రమానికి ఆహ్వానించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి నీటి బొట్టు ప్రగతికి మెట్టు అనే నినాదంతో ఈ పరికారాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టరు కంచర్ల విజయ శ్రీనివాస్ శుద్ధి చేసిన మురుగు నీటిని ప్రాంగణం లో ఉన్న లాన్‌కు, మొక్కలకు మరియు పంట పొలానికి ఉపయోగిస్తామన్నారు. ఈ పరికరంతో ప్రాంగణంలో భూగర్భ జలాల పరిమాణల పెంపుదల తో పాటు నీటి వృధా అరికట్టవచ్చున్నారు. రోజుకి లక్ష లీటర్ల పరిశుద్ధ నీటిని అందించే సామర్థ్యం ఈ ప్లాంట్ ప్రత్యేకత అని తెలిపారు.పరికరాన్ని ప్రారంభించిన అనంతరం, విద్యార్థులతో రెడ్ క్రాస్ సొసైటీ ముఖ్య ఉద్దేశాన్ని మరియ రక్త దానం ప్రాముఖ్యతను విద్యార్థులకు సొసైటీ బృంద సభ్యులు భీమేశ్వర రావు మరియు నాగేశ్వర రావు వివరించారు. రక్త దానం తో ఆరోగ్యం క్షీణిస్తుంది అనేది అపోహ మాత్రమే అని అన్నారు. రక్త దానం దాదాపు ప్రాణ దానం అనే విషయాన్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ ఇన్చార్జి యస్.యన్ మీరావలి, యం.బి.ఏ హెచ్.ఓ.డి డాక్టరు పావని, సివిల్ హెచ్.ఓ.డి డాక్టరు రాఘవ శర్మ, డాక్టర్ సురియా మీరా షరీఫ్, ఎలక్ట్రీషియన్ బాబు రావు, అంకబాబు, సదానంద, విద్యార్థులు పాల్గోన్నారు.

చోడవరంలో పింక్ పోలింగ్ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర – జలదంకి : మండలంలోని చోడవరం గ్రామంలో పింక్ పోలింగ్ కేంద్రాన్ని జలదంకి మండల తాసిల్దార్ ఎన్ .వాసు శనివారం ప్రారంభించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న జరగనున్న ఎన్నికల దృష్ట్యా జలదంకి మండలం లోని చోడవరం బూత్ నెంబర్ 290 పింక్ పోలింగ్ కేంద్రంగా ఎంపికైంది.ఈ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు అంతా మహిళా సిబ్బంది నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వాసు మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రాన్ని పింకు పోలింగ్ కేంద్రంగా ఎన్నికల అధికారులు ఎంపిక చేయడం జరిగిందని ఇందులో భాగంగా చోడవరం ఎంపిక అయిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మహిళలకు మహిళ సాధికారతపై అవగాహన కల్పిస్తూ మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. రామచంద్ర, సెట్నల్ ఆఫీసర్ వెంకటప్రసాద్, జలదంకి ఎస్ఐ ఆదిలక్ష్మి, బిఎల్ఓ సుకుమార్, పంచాయతీ సెక్రటరీ నాగరాజు మహిళలు పాల్గొన్నారు.

టిడిపి కూటమిని గెలిపించాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : టిడిపి కూటమిని గెలిపించాలని శ్రీ విక్రమ సింహపురి వీధి విక్రయదారుల సంక్షేమ సేవా ట్రస్ట్ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు, ఎన్.వెంకటరత్నం, పాశం నరసింహారావులు కోరారు. స్థానిక పెద్దబజార్ చేపల మార్కెట్ సమీపంలోని నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ (ప్రెస్ క్లబ్)లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్ల తరబడి నగర వ్యాప్తంగా రోడ్డు మార్జిన్ (వీధి వ్యాపారులు) చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గతంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పొంగూరు నారాయణ చిరు వ్యాపారులైన వీధి వ్యాపారులకు షాపులు (దుకాణాలను) కేటాయిస్తామని తెలిపారన్నారు. నగర వ్యాప్తంగా సుమారు 5వేల మంది వ్యాపారులు ఉన్నారని తెలిపారు. ఈ వ్యాపారులందరికీ షాపులు కేటాయించాలని కోరారు. టిడిపి కూటమి అభ్యర్థులైన పొంగూరు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను చిరు వ్యాపారులంతా ఓట్లను వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు శరవణ, కోశాధికారి కృష్ణమూర్తి, బాలయ్య, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీని గెలిపించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ కందుకూరు పరిశీలకురాలు కామరాజు గడ్డ కుసుమకుమారి కందుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో కందుకూరు బ్రాహ్మణ బంధువులతో కలసి మంచిరాజు మురళీ ఇంటివద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ ఓట్లు పోలింగ్ గురించి తెలుగు దేశం విజయావకాశాలు గురించి చర్చించడం జరిగినది.ఈ కార్యక్రమం లో కందుకూరు శాసనసభ అభ్యర్థి ఇంటూరి. నాగేశ్వరరావు ని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి. ప్రభాకరరెడ్డి నీఅత్యధిక ఓట్లతో గెలిపించవలెనని నిర్ణయం చేసినారు. ఈ కార్యక్రమంలో కామరాజుగడ్డ. కుసుమకుమారి కిచిరు సన్మానం చేసినారు. ఈ సమావేశంలో మంచిరాజు. మురళీ, పెట్లూరి. సుబ్బారావు, పెట్లూరి సత్యం, ఇప్పగుంట. మాధవరావు, నందనవనం. రామసుబ్బారావు, రావుల కొల్లు. వెంకటేశ్వర్లు (ఆర్ వి), రాధాకృష్ణమాచార్యులు, ఏ.వి.రావు, మన్నేపల్లి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నా జీవితం సర్వేపల్లి ప్రజల సేవకు అంకితం

విశాలాంధ్ర-ముత్తుకూరు : నా రాజకీయ జీవితం అంత సర్వేపల్లి ప్రజల సేవకు అంకితం చేశానని టిడిపి, జనసేన, బిజెపి కూటమి సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు బ్రహ్మదేవం నుండి ముత్తుకూరు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రాకముందే సారా ఉద్యమంలో పని చేస్తానన్నారు. అనంతరం తన 40 ఏళ్ల రాజకీయ జీవితమంతా సర్వేపల్లి లోనే సేవ చేసేందుకై ఖర్చు చేశానన్నారు. ఆస్తులు కోల్పోయానని, చివరకు తన వద్ద తన శ్వాస తప్ప ఇంకేమి తన వద్ద మిగలలేదని నాలుగు పర్యాయాలు నియోజకవర్గంలో ఓడిపోయిన, గెలిచిన సర్వేపల్లి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నాను. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ చెన్నైకి తరలిపోతుంటే తాను ముందుగానే హెచ్చరించిన తనపై నిందలు వేసాడే తప్ప, దాని అడ్డుకుని ప్రయత్నం చేయలేదన్నారు. అలాగే కోట్స్ మైనింగ్ తవ్వేసి కరోనా ప్యాలెస్ కట్టుకున్నాడన్నారు. సర్వేపల్లి మంత్రి అవినీతి కార్యకలాపాలను కారణంగా ఇద్దరి ఎమ్మార్వోలు సస్పెండ్ అయ్యారన్నారు. తాను ఆస్తులు పోగొట్టుకుంటే, మంత్రి నియోజకవర్గం లోని ప్రజల ఆస్తులను, మైనింగ్ దోచుకుని ఆస్తులు సంపాదించుకున్నాడన్నారు. తనకు ఇది చివరి అవకాశం అని తప్పకుండా దానం ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తొలుత బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టశక్తి పాలన తరిమికొట్టాలని బిజెపి, జనసేన, టిడిపి ఒకటయ్యాయని ఆయన తెలిపారు. జనసేన సర్వేపల్లి నియోజకవర్గ కన్వీనర్ సురేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడి, దౌర్జన్యం మితిమీరి పోయాయని వారి జాతకై వచ్చే ఎన్నికల్లో పార్లమెంటుకు కమలం గుర్తుపై, సర్వేపల్లి శాసనసభ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి భార్య జ్యోతి, కుమార్తె డాక్టర్ సింధు, కోడలు శృతి రెడ్డి ,మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పలమరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున్ యాదవ్, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, ఏ కొల్లు కోదండరామయ్య, రామ్ ప్రదీప్ రెడ్డి, షఫీ ఉల్లా, అక్కయ్య గారి ఏడుకొండలు, బొ లిగర్ల శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసులు, కొత్తపల్లి రమేష్ , దాసరి శివప్రసాద్,సతీష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : తన భూమిని ఆక్రమించుకున్న, ఆక్రమణ దారులపై తగు చర్యలు తీసుకోవాలని బాధితుడు పి.వెంకట శేషయ్య కోరారు. స్థానిక పెద్ద బజార్ సమీపంలోని జర్నలిస్ట్ భవన్ (ప్రెస్ క్లబ్)లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొదలకూరు మండలం మహమ్మదాపురం గ్రామంలో తాను జీవనం సాగిస్తున్నానని తెలి పారు. అదే గ్రామంలో తమ పూర్వీకుల నుంచి కొంత భూమి వచ్చిందని, ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. పలువురు ఆ భూమిని ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు తన సమస్యను గుర్తించి, విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

నేదురుమల్లిని ఓడిస్తా-ఎంఆర్‌పిఎస్ నేత గోవిందు

విశాలాంధ్ర-రాపూరు: నేదురు మల్లిని ఓడిస్తాం.అని ఎన్డిఏకూటమి బలపరిచిన అబ్యార్ధులను గెలిపిస్తామని నేదురు మల్లిని ఓడీంచితిరుతామనిజిల్లా ఎంఆర్ పి ఎస్ అధికారి ప్రతీ నిధి గొవింద రంగయ్య తెలియజెసారు. రాపూరు మండలం పంగిలి, ఏపూరు, గోనుపల్లి, పెనుమర్తి, తెగ చెర్ల గ్రామాలలో చివరి రోజు ఎన్నిక ల ప్రచారం లో భాగంగా గోవింద రం గయ్య మాదిగ మాట్లాడుతూ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి వెంకట గిరి నియోజకవర్గ ఇన్చార్జిగా వచ్చిన తర్వాత. రాపూరు మిగిలిన ఐదు మండలాల్లో ఒక అలజడి వాతావరణం నెలకొంది రాపూరు మండల పరిషత్ అధ్యక్షురాలు మహిళలను అవమానపరిచే విధంగా ఆయన వర్గీయులు ప్రవర్తించడం. ప్రశ్నించిన ఎమ్మార్పీఎస్ నాయకులపై సోదరు ల చేత అవహేళనగా మాట్లాడించ డం సమాజంలోని మహిళలు అన్ని వర్గాల ప్రజలు గమనిస్తూనే ఉన్నా రు.ఏప్రిల్ 5వ తేదీ భారత ఉప ప్రధా ని బాబు జగ్జీవన్ రావు జయంతి ఆయన జయంతి రోజున కనీసం ఆయనకు పూలమాల కూడా చేయలేదు.ఈ దేశ పార్లమెంటే వ్యవస్థలో 40 సంవత్సరాలు కేంద్రమంత్రిగా ఈ దేశానికి ఎంతో సేవ చేసిన మహనీ యుడు అంబేద్కర్ రాసిన రాజ్యాం గాన్ని పార్లమెంటులో ఆమోదించ డంలో ఆయన పాత్ర కీలకం ఆయనే లేకపోతే ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కూడా వచ్చేవి కాదు అటువంటి మహానీయుడికి పూలమాల వే య డానికి తీరిక లేదంటే ఆయనకు దళితులు అంటే ఎంత చిన్నచూపు అర్థమవుతుంది. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఈయన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ కు కనీసం పూలమాల కూడా వేయలే వీటన్నిటిని పరిశీలి స్తే మహిళలను అవమానపరచడం, మహనీయులను గుర్తు పెట్టుకోక పోవడం, ఇలాంటి వ్యక్తులను ఓడి స్తేనే నియోజకవర్గ ప్రజలకు ఆత్మగౌ రవం ఉంటుందని. అందుకనే వెంక టగి రి నియోజకవర్గం ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కురుగొండ్ల రామకృష్ణను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. తిరుపతి పార్లమెంట్ కమలం (పువ్వు)గుర్తుపై ఓటు వేసి డాక్టర్ వరప్రసాద్ నుగెలిపించుకోవాల్సిన బాధ్యతగల మనందరి మీద ఉంది ప్రజలందరు విజ్ఞతతో నేదురు మల్లి ని ఓడించాల్సిందిగా గోవిందు రంగయ్య తెలియజేశారు.

కాకితాలపూరులో శృతి రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -మను బోలు : మనుబోలు మండలం కాకితాల పూరంలో సోమిరెడ్డి కోడలు శృతిరెడ్డి శని వారం ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింట కరపత్రాలు పంపిణీ చేస్తూ మావయ్యకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు .అనంతరం మీడియాతో మాట్లాడుతూ తన జీవితాన్ని సర్వేపల్లి అంకితం చేసిన సోమిరెడ్డికి ఈసారి ఓట్లు వేసి గెలిపించేందుకు సర్వేపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైకాపా ప్రభుత్వం కు ఓటమి ఖాయమని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేడిచర్ల వెంకటరమణ రెడ్డి, చిట్టిబాబు, సుబ్బయ్య, జనసేన నాయకులు ప్రసాద్ ,జాకీర్, టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

సిద్ద వరంలో టిడిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - రాపూరు : తెలుగు దేశం పార్టీ విజయం కోసం మండల నా యకులు,స్థానిక నాయకులు, కార్య కర్తలు ఇంటింటాతెలుగు దేశం పార్టీ విజయం కోసం మండల టిడిపి ప్రముఖులు చెన్ను తిరుపాల్ రెడ్డి, నేతృత్వంలో, మండల నాయకులు మూరం రెడ్డి మధుసూధన్ రెడ్డి, కయ్యూరి మనోహర్ రెడ్డి,మాజీ ఎంపిపి ఇసళ్ళ సూర్యప్రకాష్ యా దవ్, అద్వార్యాన స్థానికనాయకల తో కార్యక ర్తలతో ఓసి,బిసి,ముస్లిం మైనారిటీ కాలనీలలో గడప గడప కు తిరిగి తెలు గుదేశం పార్టీ ఇచ్చె సం క్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓటు వెసె నమూనాని చూపిస్తు టిడి పి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమిలో వెంకటగిరి నియేజకవర్గ టిడిపి అభ్యర్థిగా కురు గొండ్ల రామ కృష్ణ సైకిల్ గుర్తు,తిరుపతి పార్లమెం ట్ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ కమలం (పువ్వు)గుర్తు పై ఓటు వేసి గెలిపించుకోవాలని ఇంటింటా తిరుగుతు సంక్షేమ పథ కాల కరపత్రాలను పంపిణి చెసారు.

నన్ను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటా

విశాలాంధ్ర - పాలసముద్రం: నన్ను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటానని స్వతంత్ర అభ్యర్థి టి.డి. దేవరాజులు అన్నారు ఆయన శనివారం నాడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్ళి నన్ను గెలిపించండి అని ప్రజలను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చిన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలకు న్యాయం జరగాలంటే నిస్వార్థమైన నాయకత్వం అవసరమని అలాంటి మనస్తత్వంతోనే మీ ముందుకు నేను వచ్చానని మీ అమూల్యమైన ఓటు గ్యాస్ సిలిండర్ గుర్తుపై వేసి నన్ను అఖండ మెజార్టీతో నా జీవితాంతం మీకు సేవ చేసుకుంటానని ఆయన అన్నారు.

మీఇంటి ఆడపడుచును ఆదరించండి

కంటిపులి కరుణశ్రీ.స్వతంత్ర అభ్యర్థి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మీఇంటి ఆడపడుచును ఆదరించాలని జిడినెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి కంటిపులి కరుణశ్రీ కోరారు. శనివారం ఆమె మీడియా మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపిస్తూ ప్రజల మన్ననలు పొందిన వారికే ఎమ్మెల్యే గా అభివృద్ధి చేసే అనుభవం ఉంటుందని సుపరిపాలన అందించ గలుగుతామని అన్నారు. ఆదిశగా తనకు ఎంతో అనుభవం ఉందని అన్నారు.కొందరు వారసత్వ రాజకీయాలతో ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేస్తున్నారని అన్నారు.అభివృద్ధి ని మరచి,డబ్బు,మంది మార్బలం తో అధికారమే పరమావధిగా కొందరు ప్రబుద్ధులు ప్రజల్ని ఓట్లకోసం మభ్యపెడుతున్నారని అన్నారు.రాజకీయాల్లో నీతికి నిజాయితీకి తన తండ్రి,మామగారు నిలువుటద్దం గా ఉన్న నేపథ్యం ఉందన్నారు.అలాంటి వారసత్వం తోనే తాను రాజకీయాల్లోకి వచ్చి కార్వేటినగరం మండలంలో సర్పంచ్ గా సేవలు అందిస్తున్నానని చెప్పారు.ప్రజాభీష్టం మేరకు జీడి నెల్లూరు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేయుచున్నానని అన్నారు. ఈనెల 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వరుస నెంబరు 8,చెప్పులు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా అసెంబ్లీ పంపాలని నియోజకవర్గ ప్రజానీకాన్ని ప్రాధేయపడ్డారు.నోట్లకు ఓటు ప్రజాస్వామ్యానికి తూట్లు అని ప్రలోభాలకు లొంగకుండా నిరంతరం ప్రజాసేవలో వుండే తమను ఓటు రూపం లో ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందేవిధంగా పాలన అందిస్తానని అన్నారు.ప్రతిఒక్కరు ఆలోచించి నీతికి నిజాయితీ పట్టం గట్టాలని అభ్యర్థించారు.

అవకాశం ఇవ్వండి

అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం

విశాలాంధ్ర-వెంకటగిరి : నేదురుమల్లి కుటుంబం వెంకటగిరి అభివృద్ధి అభిమానంగా ఇప్పటివరకు ఎంతో చేసిందని, తనను ఆదరించి అవకాశం ఇస్తే వెంకటగిరి రూపురేఖలు మార్చేలా అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తానని వైయస్సార్సీపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆయన నివాసంలోని ఎన్ జె ఆర్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరి కొన్ని గంటల్లో జరగబోవు ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీకి ఏకపక్షంగా పట్టం కట్టబోతున్నారని, సీఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి విశాఖలో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం తథ్యమని చెప్పారు. అభివృద్ధి ప్రణాళికను కాపీ కొట్టిన టిడిపి అభ్యర్థి.. సంక్షేమ పథకాలను చంద్రబాబు కాపీ కొట్టిన చందంగా తన అభివృద్ధి ప్రణాళికను టిడిపి అభ్యర్థి కాపీ కొట్టి తన మేనిఫెస్టోలో పొందపరచడం ఓ వక్క సంతోషంగా ఉన్నా... పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన టిడిపి అభ్యర్థి నియోజకవర్గానికి ఏమీ చేయలేక కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ను తన గొప్పగా చెప్పుకోవడం ఏమిటి అన్నారు. టిడిపి రాష్ట్ర మేనిఫెస్టోలో పొందపరచిన అంశాలను తన మేనిఫెస్టో ఒక విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్య లక్ష్మమ్మ హయాంలో వెంకటగిరి భవిష్యత్ తరాల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేయించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు సంబంధించిన మోటార్ల మరమ్మత్తులు చేయించలేక ఓ వాటర్ ట్యాంకును ఏర్పాటుచేసి అపర భగీరథుడుగా తన అనుచరులతో పొగిడించు కున్నారని నేదురుమల్లి తెలిపారు.

థామస్ ఆడబిడ్డల అండాశయాలతో వ్యాపారం చేసే ఒక బ్రోకర్

-థామస్ నువ్వు డాక్టర్ ఎలా అయ్యావు.. నీకు అర్హత ఉందా -డాక్టర్ రమ్యాను చంపింది నువ్వు కాదా...?
-నీవు డాక్టర్ అని అపిడివిట్లో ఎందుకు పొందు పరచలేదు..? -థామస్‌పై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం: టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ ఆడబిడ్డల అండాశయాలతో వ్యాపారం చేసే ఒక బ్రోకరని, పేదల రక్తాన్ని పీల్చి, దనవంతుడైన ఒక రాక్షసుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం పుత్తూరు సాక్షి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజకీయంగా నన్ను ఎదుర్కొలేక థామస్ నాపై బురద చల్లేందుకు పొదిరికుప్పం గ్రామాన్ని నేను కాల్చినట్లు చెబుతున్నావు, అయితే 1983 నాటికి నీ వయస్సు ఎంత, నా స్వగ్రామం పొదిరికుప్పం గ్రామాన్ని కాల్చుకోవాల్సిన అవసరం నాకు ఏముందని థామస్ వైఖరిపై డిప్యూటీ సీఎం నిప్పులు చెరిగారు. థామస్ నీజ జీవితం ఇక్కడి ఎవ్వరికి తెలియదనుకోకు. నీవు డాక్టర్ ఎలా అయ్యావు. డాక్టర్ అని చెప్పుకోవడానికి నీకు అర్హత ఉందా..? అని ప్రశ్నించారు. నీ స్వలాభం కోసం గైనికాల్జిస్టు డాక్టర్ రమ్యను అతి దారుణంగా చంపింది నీవు కాదా అని ప్రశ్నించారు. నువ్వు ఒక యంబ్రోలజిస్టు మాత్రమే, కానీ మునస్వామి అనే పేరును కప్పి పెట్టి తమినాడు .విదేశీలను ఏమార్చడానికి మేక వన్నెపులిలా గొప్ప శాస్త్ర వేత పేరును అంటగట్టుకుని డాక్టర్గా నిలువున దోపిడీ చేసే వాడు నన్ను నా కుటుంబాన్ని విమర్శించడమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీవు నిజమైన డాక్టర్ అయితే ఎన్నికల అధికారికి సమర్పించి అపిడ్విట్లో ఎందుకు డాక్టరని ఇవ్వలేక పోయావు, నీవు నకిలీ డాక్టర్గా ప్రజలను మోసం చేయడం ప్రజలందరికీ తెలుసన్నారు. నీవు సంతానం పేరుతో చేసే మోసానికి నా డ్రైవర్ వేలు సాక్షి అన్నారు. అతని వద్ద ఎంత తీసుకున్నావో మాకు తెలుసన్నారు. అలాగే, నీవు హత్యచేసిన రమ్య కూడా ఒతికే ఉందని, ఆమెను కూడా త్వరలో మీడి యా ముందుకు తీసుకొచ్చి నీ చరిత్ర బట్టబైయలు చేసి. చట్ట పరంగా శిక్ష పడేలా చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. నేను ఎలాంటి నేరం చేయలేదని చర్చిలో ప్రమాణం చేయగలవా అని సవాల్ విసిరారు. అదే విధంగా నేను అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని, నిరూపించక పోతే రాజకీయం నుంచి తప్పుకోవడానికి నువ్వు సిద్ధమా అని అన్నారు. థామస్ నీ చరిత్ర విప్పితే నీ అవినీతి చదల్లపుట్టల బయటకు వస్తున్నాయని, అది కూడా త్వరలోనే ప్రజలకు ముందు ఉంచి నీకు సరైన గుణపాఠం నేర్పుతానని హెచ్చరించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించండి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర- రామచంద్రాపురం : ఈవీఎం లో అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను వరుస నంబర్ - 1, ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్పను వరుస సంఖ్య - 4 ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని చంద్రగిరి వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభ్యర్థించారు శనివారం మండలంలోని కుప్పం బాదూరు లో ఎన్నికల ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకు నా జీవితం అంకితం చేస్తా నియోజకవర్గంలో ఎవరికి ఏకష్టం వచ్చినా.. పండుగ వచ్చినా.. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటున్నాం.. అందుబాటులో ఉంటున్నామన్నారు.రాష్ట్రంలోనే చంద్రగిరికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కుతుందన్నారు ప్రభుత్వ పథకాలే కాదు.. వ్యక్తిగతంగా కూడా ప్రజలకు సాయం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ప్రతిపక్ష పార్టీల మోసపూరిత హామీలు నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు రామచంద్రాపురం మండలం కుప్పంబాదూరులో జరిగిన తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సమావేశానికి తరలివచ్చిన అశేష ప్రజానీకం తరలివచ్చారు ప్రజల మధ్య నడుస్తూ.. అభివాదం చేస్తూ ముందుకు సాగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని భుజాలపై ఎత్తుకొని అభిమానాన్ని పార్టీ శ్రేణులు చాటుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు.. అన్ని విధాల అండగా ఉంటా.. మీ బిడ్డగా ఆదరించండి.. ఈవీఎం లో అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను వరుస నంబర్ - 1, ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్పను వరుస సంఖ్య - 4 ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు.. ప్రజలే నా కుటుంబం.. ప్రజాసేవకు నా జీవితం అంకితం మన్నారు రాష్ట్రంలోనే చంద్రగిరికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కుతుందన్నారుప్రభుత్వ పథకాలే కాదు.. వ్యక్తిగతంగా కూడా ప్రజలకు సాయం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం.. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత హామీలు నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు..చంద్రగిరి నియోజకవర్గంలో సైనికుల్లా పనిచేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత అంటూ హామీ ఇచ్చారు. మండలంలో ప్రజలు చూపుతున్న ఆదరణ మే 13వ తేదీన జరిగే పోలింగ్ ఫలితాల నిదర్శనంగా నిలుస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు ఏవి బ్రహ్మానందం రెడ్డి ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,వల్లేటి ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, మురుగయ్య, గిరిధర్ రెడ్డి, రమేష్ రెడ్డి, చిట్టిబాబు నాయుడు,జ్యోతి, కవిత, సెంథిల్ కుమార్,భీకిరెడ్డి, గోపి నాథ్ చౌదరి, గణపతి రెడ్డి, గోవర్ధన్ యాదవ్, భాస్కర్ యాదవ్, లావణ్య చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి,యం లోకనాథ్, కొట్టే వేణునాధ రెడ్డి, మధు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ, బిజెపి సంయుక్త ప్రచారం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిదిలో తెలుగుదేశం మరియు భారతీయ జనతాపార్టీ లు సంయుక్తంగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తు పై వేసి యంయల్ ఏగా పాశం సునీల్ కుమార్ ను , మరో ఓటు కమలం గుర్తు పై వేసి తిరుపతి యంపి గా వెలగపల్లి వరప్రసాద్ రావును గెలిపించాలని కోరారు. జడ్పీటిసి మన్నెం శీనయ్య, టిడిపి నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు అలకుంట సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు యారం వెంకటసుబ్బయ్య, మాజీ యంపిటిసి బూతు సుబ్రమణ్యం, బత్తల నాగరాజు, అన్నంరెడ్డి కిరణ్ తదితరులు ఎన్నికల ప్రచారం విజయవంతం గా

మెరుగైన అభివృద్ధి చేస్తాం

:శివశంకర్

విశాలాంధ్ర- భైరెడ్డిపల్లి : ఎమ్మెల్యేగా తాను గెలుపొందితే పలమనేరు నియోజక వర్గాన్ని మెరుగైన స్థాయిలో అభివృద్ధి చేస్తానని పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి శివశంకర్ హామీ ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలో భైరెడ్డిపల్లి స్థానిక చెక్పోస్ట్ వద్ద నుండి బాట గంగమ్మ ఆలయం వరకు ర్యాలీ జరిగిందిఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు అనుకొన్న స్థాయిలో నియోజకవర్గ సమస్యలను పరిష్కరించలేదని తమ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పలమనేరు నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారుబై ద్దిపల్లి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్, రమణప్ప ,భై రెడ్డిపల్లి మండల అధ్యక్షుడు బి ధనంజయ గౌడు, రామప్ప, మరియు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చమరగీతం పాడాలి

టీడీపి నేత మల్లెల రవీంద్ర రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనకు చమరగీతం పడాలని మండల టీడీపి నేత మల్లెల రవీంద్ర రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని దోడియం గ్రామంలో విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లెల రవీంద్ర రెడ్డి మాట్లాడుతు రాష్ట్రములో అవినీతి ఎక్కువై అభివృద్ధి మరచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తు కు జమ్మలమడుగు కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి కమలం గుర్తు కు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపి నేతలు భాస్కర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, విజయ భాస్కర్ రెడ్డి, వడ్డీకాసులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి:సిఐ

విశాలాంధ్ర -రామాపురం : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని 13 గ్రామపంచాయతీలో 32 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని సిఐ గంగాధర్ బాబు. తాసిల్దార్ శ్రీనివాసులు. కూటమి వైఎస్ఆర్ పార్టీ నాయకులకు కార్యకర్తల సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణములో శనివారం సాయంత్రం కూటమి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులతో వారు ఎన్నికల విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజలు నిర్భయంగా ఓటు వేసుకునే విధంగా ఏజెంట్లు చూడాలన్నారు. ప్రజలను ఎలాంటి భయభ్రాంతులను గురిచేసిన గ్రామ నాయకుల బాధ్యత ఉంటుందన్నారు. ఏజెంట్ పోలింగ్ కేంద్రంలో ఏజెంట్ గా ఉన్న వ్యక్తి మళ్లీ మళ్లీ బయటికి రాకూడదని భోజనం టైం లో రావాల్సి ఉంటుందన్నారు. వారి స్థానంలో రిలీఫ్ ఏజెంట్ ఉండడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు ఎవరి పని వాళ్లు చూసుకుని ప్రజల ద్వారా ఓటు వేపించాలని అన్నారు. ఏజెంట్లు ఘర్షణలు దిగితే వారిని బయటికి పంపడం జరుగుతుందన్నారు. పోలింగ్ జరిగే కేంద్రాల్లో నలుగురు ఒకచోట ఉండకూడదని గుంపులుగా ఉండకూడదని అటు ఉన్న యెడల వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. రామాపురం మండలంలో మంచి పేరు ఉందని ఆ పేరును మీరు చెడగొట్టకూడదని అన్నారు. సెల్ ఫోన్స్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకు వెళ్లకూడదు అన్నారు. చట్టాలను గౌరవిస్తే మిమ్మల్ని కూడా మేము గౌరవిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఎవరైనా ఎలాంటి పరిస్థితిలో కూడా నలుగురు కలిసి ఒకచోట ఉండకూడదు అన్నారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు కనబడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి. ఏఎస్ఐ శ్రీనివాస్ శర్మ .పోలీస్ సిబ్బంది. కూటమి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో సెక్షన్ 144 అమలు

- మే 11 సాయంకాలం 6 గంటల నుంచి జూన్ 6 వరకు అమలు

- జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఈనెల 11వ తారీకు సాయంకాలం 6 గంటల నుంచి జూన్ 6వ తారీకు వరకు సెక్షన్ 144 అమలులో ఉంటుందని జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు మరియు లోక్ సభకు సార్వత్రిక ఎన్నికలు – 2024 నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి మరియు ఎన్నికల నిర్వహణలో అవాంఛనీయ సంఘటనలను నివారించడం కోసం అన్నమయ్య జిల్లాలో క్రింద తెలిపిన విధంగా సిఆర్ పిసి 1973 లోని సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు.

రాయచోటిలో ఎన్నడూ చూడని అభివృద్ధిని చేశాం

- విలేకరుల సమావేశంలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని చేశాం అని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా చేశామన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశామన్నారు. పక్క ప్రాంతాలైన రాజంపేట మదనపల్లిలో పోటీ చేసే అభ్యర్థులు మేము జిల్లా కేంద్రం చేస్తాం మాకు ఓటేయండి అని అడుగుతున్నారని అన్నారు. నేను జిల్లా కేంద్రం చేశాను నాకు ఓటేయండి అని నేను అడుగుతున్నానన్నారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో మంచి అభ్యర్థిని ఎన్నుకోండి అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారో, చేస్తారో అనే వాళ్ళనే ఎన్నుకోండి అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి

అమీర్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు అన్నారు. శనివారం కడప నగరంలోని 27వ డివిజన్లోని గౌస్ నగర్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి మరియు కడప ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి గెలుపు కోసం ఓటు వేసి, వేయించి గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్ బాబు ఇంటింటికీ తిరిగి చంద్రన్న సంక్షేమ పథకాలను వివరించి, ఓట్లు అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ మరియు జనంలో ఉన్న ప్రజాదారణ చూసి ఖచ్చితంగా మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మరియు మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు ముస్తాక్, రహ్మతుల్లా, అలీ, టీడీపీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్, టీడీపీ నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మలపాటి, బుల్లెట్ నూర్, ఫిరోజ్, టి.ఎన్.ఎస్.ఎఫ్ నగర అధ్యక్షులు అనిల్ , టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంచివారికే ఓటు వేయండి

నిజాయితీకి నిబద్ధతకు పట్టంకట్టండి

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక మాలమహానాడు కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ తెలిపారు. 2024వ సంవత్సరం మే 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల వివేకంతో ఆలోచన చేసి నిజాయితీకి నిబద్ధతకు పట్టం కట్టాలని మంచివారిని ప్రజాప్రతి నిధులుగా ఎన్నుకోవాలని అన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పెద్ద ఆయుధమని ఏటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలని ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అంటే ప్రజల కన్నీళ్లు తుడిచే వారే కావాలి తప్ప ప్రజల కన్నీలకు కారణం కాకూడదని తాత్కాలిక ప్రయోజనాలు చూడకుండా ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వారిని సమర్థులు గుణవంతులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నీతివంతమైన నిస్వార్థ రాజకీయ నేతలను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని మనందరికి విద్య వైద్యం న్యాయం ఆహార భద్రత ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రయత్నం చేసేవారికి మనం ఓటేద్దాం సమాజంలో సమతను సౌభ్రాతృత్వాన్ని నెలకొలిప్పే సంక్షేమరాజ్యాం కోసం మనం ఓటేద్దాం భవిష్యత్ తరాలకు బాటలు వేద్దాం అని పిలుపునిచ్చారు.

పట్టణంలో జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు టౌన్ లో గల వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ తన టీం అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్ర వారం పీలేరు టౌను లోని ఒక రెస్టారెంట్ బారును మరియు గర్నిమిట్ట లోని మద్యం దుకాణాన్ని కూడా ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచు కోవాలనీ సంభందిత సిబ్బంది కి సూచనలు జారీ చేసారు. రూల్స్ ను అతిక్రమిస్తే చర్యలు తప్పవని చిన్న పొరపాట్ల కు కూడా తావివ్వకుండా మసలు కో వాలన్నారు.మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని చెక్ పోస్టు లను కూడా ఆకస్మికంగా తనిఖీలు చేయడమే కాకుండా మదనపల్లిలోని మద్యం డిపోను కూడా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సంభందిత రిజిస్టర్ ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్ పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి, పోలీస్ సబ్ - ఇన్స్ పెక్టర్ గాయత్రీ, జి ఎస్ టి ఓ అధికారి హేమంత్ కుమార్ తో పాటు టీం సభ్యులు సుధాకర్,విజయ్ మరియు రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలి: అరిపూల్లా

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్ల అన్నారు శనివారం కడప నగరంలోని బేస్తావీధిలో మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత అరిపూల్లా యువతకు టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలకు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఇప్పటి వరకు జగన్మోహన్ రెడ్డి మన ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. కడప లో అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. కడప లో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే ఆ సమస్యలన్నిటిని వేగంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈనెల 13వ తేది జరగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపి పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి తో పాటు ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి- వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి, నారాయణ విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఎన్నికల ప్రచారసమరంలో టీడీపీఅభ్యర్థులునెల్లూరు నగరంలో ప్రచారం చివరి రోజు అయిన శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి విఆర్సి సెంటర్ వద్ద నుండినెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిటీఎమ్మెల్యేఅభ్యర్థిపొంగూరునారాయణ నిర్వహించిన ఎన్నికల ప్రచారం నాయకులు,ప్రజలతో నగరవీధులు జనమయంఅయ్యాయి. వీఆర్సీ సెంటర్ నుంచి ప్రారంభమైన రోడ్ షో గాంధీబొమ్మ, ట్రంక్ రోడ్డు, ములుముడి బస్టాండ్,చిన్నబజారు, పెద్దబజారు,మూలపేట సెంటర్ వరకు కొనసాగింది.ఈసందర్భంగాఎన్నికల సమరానికి సై అంటూవీపీఆర్, నారాయణ విల్లు ఎక్కుపెట్టి రోడ్‌షోను ప్రారంభించారు. ఈ రోడ్ షోలో వేమిరెడ్డి,నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రూప్ కుమార్ యాదవ్.. నారాయణ సతీమణి రమాదేవి,కుమార్తెలుడాక్టర్ సింధూర , డాక్టర్ షరణి పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థివేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డిమాట్లాడుతూఈ ఎన్నికలుధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నాయన్నారు. మనకురెండురోజులే సమయముందని ఓటుఅనేఆయుధంతోవైసీపీనాయకులకు తరిమి కొట్టాని పిలుపునిచ్చారు. అవినీతిపరులకు,అక్రమాలుచేసేవారికి మీఓటుతోబుద్ధిచెప్పండనికార్యకర్తలను కార్యోన్ముఖులను చేశారు. నెల్లూరు నగరానికి మంచి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ లాంటి మౌలిక సదుపాయాలు కావాలంటే తనను ఎంపీగా, నారా యణని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బడుగు బహీన వర్గాలకు సంక్షేమం, యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబుసీఎం కావాల్సినఆవశ్యకతను గుర్తుచేశారు.అభివృద్ధి జరగాలంటే మన ప్రభుత్వం రావాలని, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గాదేశమంతా కీర్తించేచంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. జూన్ 4 న మనం ఇక్కడే విజయోత్సవ సంబరాలు చేసుకోబోతున్నామని అన్నారు. విలువైన సమయాన్ని వెచ్చించి మా విజయం కోసం కృషి చేస్తున్న ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.మాజీ మంత్రి,సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూఒక నాయకుడు ఓ నియో జకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తేసంపూర్ణబాధ్యత వహిం చాల్సి ఉంటుందన్నారు. 2014లో నేను ఎమ్మెల్యేగా పోటీచేసి గెలవకపోయినా..నేను పుట్టిన నెల్లూరును అన్నీ రంగాల్లో డెవలప్‌మెంట్ చేయాలనే లక్ష్యంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని చెప్పారు. దాని ఫలితమేనేటి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ గానీ, తాగునీటి పథకం గానీ, ఎండ్ టూ ఎండ్ రోడ్లు గానీఇలా చెప్పుకుంటే అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నెల్లూరు ప్రజల సంక్షేమం కోసం చేపట్టానని చెప్పారు. ప్రస్తుతం నేను ప్రత్యక్షంగా పోటీ చేస్తున్నానని చెప్పారు. నెల్లూరును సమగ్రాభివృద్ధి చేయడమే నా ధ్యేయమని నారాయణ మాటిచ్చారు. జరగనున్న ఎన్నికల్లో సిటీ ఎమ్మెల్యేగా నన్ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ గెలిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్ మారాలంటే మంచి ప్రభుత్వం రావాలని, ఆ దిశగా టీడీపీని గెలిపించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. నారాయణ నెల్లూరును విశేషంగా అభివృద్ధి చేశారని, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజల దాహార్తి తీర్చేందుకు జిల్లా వ్యాప్తంగా వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేశారని తెలిపారు.

ఎన్నికలు సజావుగా నిర్వహణకు..

రాజకీయపార్టీలు సహకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారా యణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో అనుమతి లేకుండా వాహనాలను వినియోగించకూడదని ఆయన అన్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 13వ తేదీ ఉదయం7 గంటల నుండి సాయంత్రం 6 వరకు జరుగు తుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలోపు ఎవరు ఉండకూడదన్నారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5:30 గంట లకు మాక్ పోల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే రాజకీయ పార్టీల ఏజెంట్లు ఉదయం 5:30 గంటలకు అందుబాటులో ఉండాలన్నారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఇద్దరు ఒక టేబుల్ రెండు కుర్చీలతో ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఓటర్లు జాబితాలో ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించు కోవాలన్నారు.ఓటర్లు తమ గుర్తింపు కార్డులను చూపించి ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాలమౌలిక సౌకర్యాలుఏర్పాటుచేశామన్నారు.ఎన్నికల కు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే సి విజిల్ యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.